బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన నాయకులు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన నాయకులు

శాలిగౌరారం, జూన్ 27 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మండలంలోని మాధారం కలాన్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు జెర్రిపోతుల చంద్రమౌళి గౌడ్, చింతల శంకరయ్య యాదవ్, నోముల శ్రీనివాస్, నోముల పరమేశ్ ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ బలోపేతం కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు.

భూసమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

- నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి

మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి, పక్కన ఎస్ఐ ప్రవీణ్‌కుమార్

శాలిగౌరారం, జూన్ 27 : రైతులకు సంబంధించిన భూసమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. శాలిగౌరారం పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆయన సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. భూమిని సేధ్యం చేసుకుంటూ కబ్జాలో ఉన్న రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. భూ వివాదాలు గ్రామ స్థాయిలోనే పరిష్కరించుకోవాలన్నారు. ఏదైనా తీవ్రమైన సమస్యలుంటే కోర్టును ఆశ్రయించాలని అన్నారు. అలాగే డివిజన్ వ్యాప్తంగా క్రైమ్ రేట్‌ను తగ్గించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని బైరవునిబండ, పావురాలగూడెం గ్రామాల్లో వివాదస్పదంగా ఉన్న భూములను, వాటి గెట్లను పరిశీలించి శాంతి యుతంగా పరిష్కరించుకోవాలని ఆయా రైతులకు సూచించారు. డీఎస్పీ వెంట శాలిగౌరారం ఎస్ఐ వాస ప్రవీణ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఉన్నారు.

శాలిగౌరారం: మాదారంలో వర్షం కురువాలని చుట్టుకాముడు ఆడుతున్న మహిళలు

వర్షాలు కురువాలని చుట్టుకాముడు

శాలిగౌరారం, జూన్ 27 : వరుణ దేవుడు కరుణించాలని వర్షాలు కురవాలని వేడుకుంటూ యాదవుల సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మాదారం కలాన్ గ్రామంలో గురువారం చుట్టుకాముడు ఆడారు. గ్రామంలోని గంగ దేవమ్మ ఆలయం ప్రాంగణంలో నీళ్ల బిందెలను ఉంచి మహిళలు ప్రదక్షిణలు చేశారు. అనంతరం చుట్టుకాముడు ఆడారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

నల్లగొండ రూరల్, జూన్ 27 : శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్, జేయూ సైన్సెస్ ఆధ్వర్యంలో నల్లగొండ మండలంలోని కొత్తపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 500 నోట్ బుక్స్‌ను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నోట్స్‌బుక్స్ దాతలు పగిడి విఘ్నేశ్వర్,ప్రతినిధులు గుండెబోయిన సురేశ్, మాజీ సర్పంచ్ రొమ్ముల నాగయ్య, పాలడుగు ఆజయ్, బోధనపు రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ :మండలంలోని గార్లబాయిగూడెం ప్రాథమిక పాఠశాలలోని 60 మంది విద్యార్థులకు దాతలు చింత సైదులు, ఉపేంద్ర దంపతులు గురువారం నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సముద్రాల నారాయణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు దాతలు సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగలక్ష్మి పాల్గొన్నారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.ధర్మానాయక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు రవినాయక్, రామకృష్ణ, ఏఏపీసీ చైర్మన్ భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నీలగిరి, జూన్ 27. : అప్పుల బాధతో వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. నల్లగొండ టూటౌన్ ఎస్ఐ రావుల నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన జాకీర్ అలీ(44) నల్లగొండ రైల్వే బ్రిడ్జి వద్ద పాన్‌షాప్ నిర్వహిస్తూ మద్యానికి బానిసయ్యాడు. దీనికి తోడు అప్పులు కూడా ఎక్కువ కావడంతో బుధవారం రాత్రి ఇంట్లో అందరూ నిద్రపోతున్న సమయంలో పురుగల మందు తాగి అత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దాంతో కుటుంబ సభ్యులు నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లగా గురువారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. జాకీర్ అలీ భార్య సలీమా ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు. మృతుడికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఒరిజినల్ లింకు డాక్యుమెంట్స్ పోయినవి

ఆంగోత్ రాజి W/o. శక్రు, R/o.ఆంగోత్ తండ H/o.చెన్నారం గ్రా॥ కొండమల్లెపల్లి (మం) నల్లగొండ (జి) నివాసికి చెందిన లింకు డాక్యుమెంట్స్ (No.4063/2022, 4603/2022 & 1483/2012) తేది:16.06.2024 నాడు దేవరకొండ పట్టణం & మం॥లో Xeroxకి వెళ్తుండగా పోయినవి దొరికినవారు సంప్ర॥9959452029.

NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638

క్రీడలతో మానసికోల్లాసం

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి

యువకులతో కలిసి క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), జూన్ 27: క్రీడలతో యువకుల్లో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. ఎంసీకేఆర్ యువసేన ఆధ్వర్యంలో మండలంలోని బోయగూడెం గ్రామంలో గురువారం నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యవంతమైన సమాజం క్రీడా మైదానం నుంచే ప్రారంభమవుతుందన్నారు. అనంతరం ఆయన క్రికెట్ ఆడి యువకులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్, మాజీ సర్పంచ్ నెమలి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు బివి.రమణరాజు, నాయకులు వంగూరి కృష్ణ, వంగూరి రేణు కాబుజ్జయ్య, కిశోర్‌నాయక్, కూన్‌రెడ్డి లింగారెడ్డి, మాలె సత్యం, దుర్గారెడ్డి, రవీంద్ర చారి, పొదిల మల్లయ్య, శ్రవణ్ కుమార్, లింగాల రవి, కోరె రమేశ్, జలంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

కొండమల్లేపల్లి, జూన్ 27 : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తుడడంతో గురువారం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పదేండ్లగా జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు సీతారాం నాయక్, గిరి శ్రీనయ్య, నాగరాజు, రమాదేవి, కవిత, మంజులకు హెచ్ఎం నాగేశ్వర్‌రావు రిలీవ్ చేస్తూ ఉత్తర్వుల పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు జనార్దన్‌రెడ్డి, ఆశోక్‌కుమార్, కట్టెబోయిన శ్రీనివాసులు, సైదానాయక్, యాదయ్య, సుధాకర్, నల్లా నర్సింహ పాల్గొన్నారు.

కోర్టు తీర్పు మేరకు పోస్టులను భర్తీ చేయాలి

చందంపేట, జూన్ 27 : గురుకుల ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో బ్యాక్‌లాగ్ పోస్టులు ఉండకుండా కోర్టు తీర్పు మేరకు పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. గురుకుల టీచర్ల పోస్టుల భర్తీలో ఒకే అభ్యర్థికి రెండు, మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడంతో బ్యాక్‌లాగ్ ఏర్పడుతున్నాయని, దాంతో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. నిరుద్యోగులకు అన్యాయం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు.

చిల్కమర్రి మాజీ సర్పంచ్ విజయలక్ష్మికి జాతీయ అవార్డు

పెద్దఅడిశర్లపల్లి, జూన్ 27: మండలంలోని చిల్కమర్రి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కేతావత్ విజయలక్ష్మిమున్ననాయక్ 2024 సంవత్సరానికి బహుజన సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్నారు. ఈనెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బహుజన వెస్టర్న్ రైటర్స్ 7వ రాష్ట్ర స్థాయి సమావేశంలో జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ అవార్డును ప్రదానం చేశారు.

విద్యుదాఘాతంతో పశువుల మృత్యువాత

నిడమనూరు, జూన్ 27 : మండలంలోని గుంటిపల్లి గ్రామంలో విద్యుదాఘాంతో గురువారం బర్రె మృతి చెం దింది. గ్రామానికి చెందిన రైతు కంచర్ల సీతారాంరెడ్డికి చెందిన బర్రె బుధవారం రాత్రి పశువుల కొట్టంలో కట్టేశాడు. తెల్లవారుజామున తాడు తెంపుకుని గ్రామ శివారులోకి వెళ్లి ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ తీగ తగలడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన కొందరు రైతుకు సమాచారమందించారు. బర్రె విలువ సుమారు రూ.70 వేలకు పైగా ఉంటుందని రైతు తెలిపారు.

బొక్కమంతల పహాడ్‌లో ఆవు

మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన రాం మట్టయ్య కు చెందిన ఆవు గురువారం మధ్యాహ్నం నీళ్లు తాగేందుకు బొక్కమంతల పహాడ్ శివారులోకి వెళ్లింది. నీళ్ల కోసం వెళ్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ తీగ తగలడంతో విద్యుత్ తగిలి మృతి చెం దింది. రైతులు గమనించి రైతు మట్టయ్యకు సమాచారం అందించారు.

250 ట్రాక్టర్ల ఇసుక డంప్ స్వాధీనం

నార్కట్‌పల్లి, జూన్ 27 : మండలంలోని అమ్మనబోలు గ్రామంలో మూసీ వాగు నుంచి అక్రమంగా డంపింగ్ చేసిన 250 ట్రాక్టర్ల ఇసుకను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఐ అంతిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు

ఆర్థిక అసమానతలు తొలగాలంటే భూమిపంపిణీ చేయాలి : కేవీపీఎస్

రామగిరి, జూన్ 27: సమాజంలో అసమానతలు తొలగిపోవాలంటే ప్రతి కుటుంబానికి భూమి పంపిణీ జరగాల్సిందేనని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు ఎంవీఎన్ ట్రస్టు భవనంలో గురువారం రెండో రోజు రాజకీయ శిక్షణ తరగతులలో తొలుత మతం మతోన్మాదం ప్రభావం, పరిష్కారాలు అనే పాఠాన్ని పిట్టల రవి బోధించారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో కేటాయింపులు చేసి దళిత, గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరశు రాములు, కోడి రెక్క రాధిక, బొట్టు శివకుమార్, గాదె నర్సింహ, మంజుల సుకన్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలూనాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

చందంపేట(దేవరకొండ), జూన్ 27 : దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు ఆవిరినేని గోపాల్‌రావు, కంబాలపల్లి ఎంపీటీసీ ముత్యాల చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ మండల నాయకుడు వంశీశర్మ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడారు. రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉండడంతో పాటు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందారని గుర్తు చేశారు. వారి వెంట కాంగ్రెస్ దేవరకొండ పట్టణాధ్యక్షుడు యూనూస్, నేరేడుగొమ్ము ఎంపీపీ బిక్కునాయక్, పాపానాయక్,సీత శ్రీను ఉన్నారు.

మాల్ శివాలయంలో ప్రత్యేక పూజలు

మాల్ : ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్‌కు మంత్రి పదవి రావాలని మాల్‌లోని శివాలయంలో గురువారం ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పూరె లక్ష్మణ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు అందరూ మద్దతు పలు కుతూ ఆయా ఆలయాల్లో పూజలు నిర్వహించారని ఆయన తెలిపారు. ఆయన వెంట పూరె శ్రీదేవి, సంఘం నాయకులు ఉన్నారు.

రామగుండం థర్మల్ పవర్ హౌస్ నిర్మాణం జెన్‌కోకు అప్పగించాలి

జెన్‌కో సీఈ మంగేశ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న జేఏసీ నాయకులు

నందికొండ, జూన్ 27 : రామగుండంలో నిర్మాణం చేపడుతున్న 800 మెగావాట్లు థర్మల్ పవర్ హౌస్ నిర్మాణం, నిర్వహణ టీఎస్ జెన్‌కోకు అప్పగించాలని నందికొండ పైలాన్‌కాలనీలోని జెన్‌కో కార్యాలయంలో విద్యుత్ జేఏసీ నాయకులు జెన్‌కో సీఈ మంగేశ్‌కుమార్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తిలో రంగంలో అత్యంత అనుభవం ఉన్న టీఎస్ జెన్‌కోకు కాకుండా థర్మల్ పవర్ హౌస్ నిర్మాణం బొగ్గు గనులు తొవ్వే సింగరేణికి అప్పగించాలని ప్రయత్నాలు చేస్తుందని పేర్కొన్నారు. రామ గుండంలో జెన్‌కోకు సంబంధించిన స్థలం, ఇండ్లు, సిబ్బందితో అన్ని వసతులు ఉన్నాయని, అన్ని కంపెనీల కంటే తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నందున జెన్‌కో అప్పగించాలని పేర్కొన్నారు. థర్మల్ పవర్ హౌస్ నిర్మాణం కోసం సింగరేణికి అప్పగించడం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని జెఏసీ నాయకులు అన్నారు. రాష్ట్రం ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకోకుంటే భవిష్యత్ కార్యచరణ చేపడుతామని తెలిపారు.

నల్లగొండ బైపాస్ నిర్మాణంలో ఆప్షన్-3ని మార్చాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బాధితులు

నీలగిరి, జూన్ 27. నల్లగొండ పట్టణంలో నిర్మించనున్న బైపాస్ రోడ్డు(ఎన్‌హెచ్565)కు సంబంధించి ఆప్షన్-3ని మార్చాలని కోరుతూ బాధితులు నల్లగొండ బీజేపీ నాయకులతో కలిసి గురువారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి సదరు అధికారులతో మాట్లాడి క్షేత్ర స్థాయిలో వెళ్లి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిశీలన చేయాలని ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, బాధితులు జనగాం వెంకన్న, దోనాల నాగార్జున్‌రెడ్డి, బీరవెల్లి వీరప్రసాద్, కుక్కల వెంకట్‌రెడ్డి, ఉజ్జిని వెంకటనర్సింహారావు ఉన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

వేములపల్లి : అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ విజయ్‌కుమార్

వేములపల్లి, జూన్ 27: మండలంలోని మూసీ, పాలేరు వాగుల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే ఉపేక్షించేది లేదని తాసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని సల్కునూరు, రావులపెంట గ్రామాల్లో గురువారం అక్రమ ఇసుక రవాణా, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై వారు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారు మాత్రమే ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించాలని సూచించారు.మాదకద్రవ్యాలకు బానిసలై తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచులు దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, అంకెపాక రాజు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

హాలియా : అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తే చట్టరీత్య చర్యలు తప్పవని తాసీల్దార్ జయశ్రీ, హాలియా సీఐ జనార్దన్ గౌడ్ హెచ్చరించారు. హాలియా లక్ష్మీనర్సింహా గార్డెన్‌లో గురువారం ఇసుక ట్రాక్టర్ యజమానులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభు త్వం కొత్తగా సాండ్ పాలసీ తీసుకొచ్చినా ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు ఎవ్వరూ కూడ ఇసుక అక్రమ రవాణా చేయరాదని సూచి ంచారు. సమావేశంలో హాలియా ఎస్ఐ సతీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హాలియాలో మాట్లాడుతున్న తాసీల్దార్ జయశ్రీ

నీట్‌ను రద్దు చేయాలని నిరసన

నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న నేతలు

రామగిరి, జూన్ 27: నీట్ పరీక్షా విధానాన్ని, ఎన్‌టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ గడియారం సెంటర్‌లో గురువారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్‌లో చోటు చేసుకున్న పరిణామాలతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సోమయ్య, విద్యా పరిరక్షణ కమిటీ నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షుడు ఆర్.విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు పి. వెంకులు పాల్గొన్నారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

గంజాయి రవాణా చేస్తున్న నిందితులకు రిమాండ్

- డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, జూన్ 27: గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు అంతర్రాష్ట్ర నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పట్టణంలోని అద్దంకి– నార్కట్‌పల్లి రహదారి వెంట టూ టౌన్ సీఐ నాగార్జున తన సిబ్బందితో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా బైపాస్ రోడ్డు పక్కన పవన్ మోటార్స్ వెనుక నిర్మానుష్య ప్రదేశంలో అనుమానాస్పదంగా కొందరు వ్యక్తులు కనిపించడంతో వారి వద్దకు వెళ్తుండగా పారిపోయే ప్రయత్నం చేశారు. వారిని పట్టుకొని విచారించగా మాచర్లకు చెందిన బత్తుల కుమారి, మిర్యాలగూడ పట్టణానికి చలసాని కోటేశ్వర్‌రావు, సంపత్, అశోక్, నేనావత్ అశోక్, నల్లగొండ గొల్లగూడకు చెందిన మహమ్మద్ షంషేర్‌తో కలిసి గంజాయి రవాణా చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. మాచర్లకు చెందిన బత్తుల కుమారి నుంచి మిగిలిన నలుగురు నిందితులు తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో అమ్ముతున్నట్లు చెప్పారు. వీరి నుంచి రూ.2.1 కిలోల ఎండు గంజాయి, మొబైల్ ఫోన్, రూ.2వేల నగదు, నొప్పులకు సంబంధించిన 3,600 టాబ్లెట్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో టూటౌన్ సీఐ నాగార్జున, రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐలు రాంబాబు, కృష్ణయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజంపై అవగాహన ఉండాలి: డీఎస్పీ

పెద్దవూర :విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన గురుకుల కళాశాలను గురువారం ఆయన సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు, మొబైల్, ఇతర విషయాలపై అవగాహన కల్పించారు.అనంతరం కళాశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీరబాబు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామచంద్ర రావు పాల్గొన్నారు.

వీర్లపాలెం కోదండ రామాలయంలో చోరీ

ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

దామరచర్ల, జూన్ 27: మండలంలోని వీర్లపాలెం కోదండ రామాలయంలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆలయంలో బంగారు ఆభరణాలు, 4కేజీల వెండి పూజ సామగ్రి చోరీకి గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం ఆలయంలో పనిచేసే వ్యక్తి గుడి తలుపులు తెరిచి చూడగా గర్భగుడి తలుపులు తెరిచి ఉండటంతో స్థానికులు, ఆలయ పూజారికి సమాచారం అందించాడు. ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం గోడ దూకి లోపల గర్భగుడి తాళాలు పగులగొట్టి అమ్మవార్ల మంగళసూత్రాలు, ముక్కపుడకలు, పూజకు ఉపయోగించే వెండి షఠారీలు, వెండి పాత్రలు, రెండు చిన్న పంచలోహాలు విగ్రహాలను అపహరించుకొని పోయారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వైర్లను ధ్వంసం చేసి పుటేజీని సైతం తీసుకెళ్లారు. నల్లగొండ నుంచి క్లూస్ టీం వచ్చి ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి

దామరచర్ల, జూన్ 27: అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం నాయకులు దామరచర్లకు వచ్చిన కలెక్టర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య మాట్లాడూతూ ప్రైవేటు పాఠశాలల యాజమానులు ప్రతి విద్యార్థి నుంచి రూ.40 నుంచి 50వేల వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.

అలాగే నిబంధనలకు విరుద్ధంగా యాజమాన్యాలు పాఠ్యపుస్తకాలు అమ్మకాలు జరుపుతున్నారన్నారు.

వినతిపత్రం అందజేసిన వారి లో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి సందాల శంభయ్య, నాయకులు ఎర్రమాదకుమార్, నాగరాజు, శ్రీకాంత్, బాబు, సైదరాజు తదితరులున్నారు.

రుణమాఫీపై కొర్రీలు సహించం

- బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి

నకిరేకల్, జూన్ 27 : కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై స్పష్టమైన వైఖరిని తెలియజేయకుండా కొర్రీలు పెడితే సహించబోమని, రుణం తీసుకున్న ప్రతి రైతుకు వడ్డీతో సహా మాఫీ చేయాల్సిందేనని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో రైతుభరోసా, రుణమాఫీపై గురువారం ఆయన ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోను నమ్మి రాష్ట్రంలో ఉన్న 56 లక్షల మంది రైతులు ఓటేయడం వల్ల అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. ఒక ఇంట్లో భార్యాభర్తల్లో ఒక్కరికే రుణమాఫీ చేస్తామని, రైతు సంఘాలతో సమావేశాలు పెడ్తామని, రేషన్ కార్డులు వెరీఫై చేస్తామని రోజుకో ప్రతివాదనలు బయటపడుతున్నాయని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత